హోమియోపతి

పోస్టు ద్వారా హోమియోపతి నేర్పబడును. M. D H డిప్లొమా ఇవ్వబడును. పుస్తకాని కిషణ ఉచిత ప్రాస్పెక్టసు భారత దేశంలో అతి పెద్దదయిన ప్రీమియర్ హోమియో పతిక్ మెడికల్ కాలేజి సెక్టార్ 22-B. చండీగఢ్‌కు వ్రాయండి.

No.A.3/F.No.L.30/35311/Dt18-12-68

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సుశాఖ (1. B)

నోటిఫికేషన్

3 వ సారి టెండర్లు పిలుపు

పి. డబ్ల్యు. డి. కి సంబంధించిన 2 స్టడ్ జేకర్ లారీలు నెం. A. P. Q 143 మరియు నెం. A. P. Q 653 ఇవుడు ఉన్న కండిషన్‌లో యథాతథంగా అమ్ముటకు కొనుగోలుదారులనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదార్లు తెల్ల కాగితము మీద వారి రేట్లను ఉదహరించి సీలువేసిన కవర్లలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. (ఇ. వి) కర్నూలు డివిజన్, నంద్యాల. కర్నూలు జిల్లా వారి పేర పంపాలి. పై అడ్రసు వారు టెండర్లు 31-1-1969 సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనెదరు.

ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్ క్రింద నంద్యాలలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచిలో డ్రా చేసుకొనుటకు వీలుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. (ఇ. వి.) కర్నూలు డివిజన్, నంద్యాల వారి పేర రు. 250/- (రెండువందల ఏబది రూపాయలు మాత్రం) బ్యాంకు డ్రాఫ్టుతీసి ఒక్కొక్క టెండరుకు జతపరచి పంపాలి.

గెలుపొందిన టెండరుదారుని డ్రాఫ్టు ఉంచి, దానిని లారీ బిడ్డుకు ఎడ్జస్ట్ చేయబడుతుంది. మిగిలినవి గెలిపొందని టెండరుదారులకు ఎవరివి వారికి ఇవ్వబడును. గెలుపొందిన టెండరుదారు, అమ్మకము వారి పేర నిర్ణయించినట్లు తెలియచేసిన తరువాత 10 రోజుల లోపల మరియు వెహికిల్/వెహికల్స్ డెలివరీ తీసుకొనే సమయంలోను, బిడ్డులో మిగిలిన మొత్తంమును బిడ్డుకు 10% వేల్యుటాక్సు కలుపుకుని డిపాస్టు మెంటుకు చెల్లించాలి.

కర్నూలుజిల్లా, కోయిలకుంట్లలో ఉన్న లారీలను అఖిలాషగల టెండరుదార్లు టెండర్లు పెట్టేముందు సెక్షన్ ఆఫీసరు, పి. డబ్ల్యు. డి. కోయిలకుంట్ల, కర్నూలు జిల్లా వారి ద్వారా పరిశీలించుకొనవచ్చును.

ఎట్టి కారణము చూపకనే ఏ ఒక్క టెండరునైనా, లేదా అన్ని టెండర్లు నిరాకరించు అధికారము ఈ క్రింది సంతకందారు కలిగి ఉన్నారు.

(సం) యస్. కామేశ్వరరావు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి,

కర్నూలు డివిజన్, నంద్యాల.

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరింపబడిన జైళ్ళకు 1-4-1969 నుండి 31-3-1970 వరకు ఆహార పదార్థములు, ఇతర కిరాణా పదార్థములు సరఫరా చేయుటకు సీలు వేయబడిన టెండర్లు నదరు జైళ్ళకు యెదురుగా వ్రాయబడిన తేదీలో స్వీకరింపబడును.

ముఖ్యమైన ఆహారపదార్థములు:— దొడ్డుబియ్యము, పప్పులు, నువ్వులనూనె, వేరుశెనగనూనె, ఎండుమిరపకాయలు, చింతపండు, మాంసము, కూరగాయలు, పాలు, కట్టెలు, దనియాలు మొదలగునవి.

ముఖ్యమైన ముడిసరుకులు (సెంట్రల్ జైళ్ళకు కావలసినవి):— గోగునార దారం (జూట్ దారం), పేకుకర్ర, ఉన్నిదారము, తోళ్లు, ప్రేమువూదలు, కర్రలు, ఫినాయలు చేయుటకు కావలసిన ముడిసరుకులు, సబ్బుచేయుటకు కావలసిన ముడిసరుకులు, వడ్రంగి సామాను పేకులు మొదలగునవి.

వరుస సంఖ్య	జైలు పేరు	టెండర్లు అంగీకరించు చివరితేది
1.	సెంట్రలు జైలు రాజమండ్రి మరియు స్టేట్ జైలు ఫర్ ఉమెన్, రాజమండ్రి	13-2-1969
2.	సెంట్రలు జైలు, విశాఖపట్టణము మరియు బోర్స్టల్ స్కూలు, విశాఖపట్టణము	17-2-1969
3.	సెంట్రల్ జైలు, వరంగల్	18-2-1969
4.	సెంట్రలు జైలు హైదరాబాద్, మరియు జైళ్ళ సంస్థలు, హైదరాబాద్, స్టేట్ అప్‌టర్ శెర్‌హోమ్, మరియు బిగ్ బ్రదర్సు ఆఫీసు మల్లేపల్లి, హైదరాబాద్	20-2-1969
5.	ప్రిజనర్స్ అగ్రికల్చరల్ కాంపు అనంతపురము	23-2-1969
6.	జిల్లా జైలు విజయవాడ	24-2-1969
7.	జిల్లా జైలు, నల్గొండ	21-2-1969
8.	జిల్లా జైలు కరీంనగర్	22-2-1969
9.	జిల్లా జైలు, మహబూబ్ నగరము	26-2-1969
10.	సబ్ జైలు, గ్రేడ్ II గుంటూరు	24-2-1969
11.	జిల్లా జైలు, నంగారెడ్డి	17-2-1969
12.	జూనియర్ బర్టిఫైడ్ స్కూలు, ఏలూరు	21-2-1969
13.	రిసెప్షన్‌హోమ్ విజయవాడ	25-2-1969
14.	జిల్లా జైలు, నెల్లూరు	26-2-1969

సూచన :- పై టేబిలులో మాన్యుఫ్యాక్చరీ సెక్షనులు ఉన్న జైళ్ళలో ఆ సెక్షనులకు కూడ అన్వయించును.

(2) హైదరాబాద్ సికింద్రాబాద్‌లోని అన్నిజైళ్ళ సంస్థలకు సరఫరాలు. సరఫరా చేయుటకు హైదరాబాద్ సెంట్రల్ జైలు సూపరింటెండెంటువారు కామన్ టెండర్లు అంగీకరించెదరు.

(3) సెంట్రల్ జైలు విశాఖపట్టణము బోర్‌స్టలు స్కూలు విశాఖపట్టణము టెండింటికి సి. సెంట్రల్ జైలు, విశాఖపట్టణము సూపరింటెండెంటువారు. కామన్ టెండర్లు అంగీకరింతురు.

(4) పూర్తి వివరములు నదరు సూపరింటెండెంట్లు వారివద్దనుండి పొందవలయును.

(సం.) వి. శ్రీనివాసన్,

ఇన్‌స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, ఆంధ్ర.

చిన్న కథ

ఇద్దరు మూర్తులు

— సోదుం రామమోహన్

రామ్మూర్తి ఆరోజు ఎంత తాందరగా లేవాలనుకున్నాడో, అంతఆలస్యంగా లేచాడు. తలుపు తీసి, పొద్దువైపు చూశాడు. అరడిగుంటె గుడ్లెలుమంది. పొద్దు బాగా ఎక్కింది. ఈ వేళప్పుడు కోళాయిదగ్గర జనం క్యూలో కలబడుతుంటారు. తను ఇక నీళ్లు తెచ్చుకోటం కష్టే. చీకటి విత్తకముందేలేచి, రెండుబిందెల నీళ్ళు తెచ్చుకోవాలనుకుని, రాత్రి ఎంత పెందలకడ పడుకున్నా త్వరగాలేవలేక పోయారు తను. ఇంట్లో చుక్కనీళ్ళులేవు మొహం ఎలా కడుక్కోవాలి? స్నానమెలా చేయాలి? రామ్మూర్తికి కాసేపు తల తిరిగినట్లయింది. కాసేపు ఏని మనిషిని మనసులోనే తిట్టుకున్నాడు. తనెంత బ్రతిమాలినా అది ఈరోజు ఏనిలోకి రాలేదుని పాచిని చేయకుండేమానె. ప్రొద్దున్నేవచ్చి కనీసం బిందెడు నీళ్ళెయినా పొయ్యమంటే నావల్ల కాదంది. విశాల వూరికి పోయినప్పట్నించి తను పనివనిషితో వేగలేకపన్నున్న మాటనిజమే. కానీ నిన్న సాయంత్రం అది అకస్మాత్తుగా రెండ్రోజులు పని లో రాలేను అనేసరికి తను గాభరాపడి పోయాడు. తనుఉన్న ప్రదేశంలో ఎవరూ స్వయంగా వంపుదగ్గరకెళ్లి నీళ్ళు తెచ్చుకోరు. అంతా పని మనిషిమీద ఆధారపడ్డవాళ్ళే. అయినా ఈ పని మనుషులు మరీ తెగ నీలుగుతున్నారీ మధ్య. కాకపోతే ఇవ్వాళా, రేపు దానెమ్మ పోస్తుందేమిట నీళ్ళు?

రామ్మూర్తి మెల్లిగా ఇంట్లోకి ప్రవేశించి దుర్రీలో కూచున్నాడు. స్కూలు టైమవడం వచ్చేసరికి గుండె వేగం గా కొట్టుకో సాగింది. ఇవ్వాళ్టితో ఇన్సెక్షన్ అయిదు. నిన్న. మొన్న బాలామంది వంతున్న ఇన్‌స్పెక్టర్ని చూస్తూనే, పాఠాలు చెప్పలేక గడగడలాడి పోయేడు. ఇవ్వాళ తనవంతు ఇంగ్లీషు. సోషల్‌స్టడీస్-రెండు పాఠాలూ-బాలా ఎఫెక్టివ్‌గా, ఇన్‌స్పెక్టర్ స్టన్ అయ్యేలా-చేయాలనుకున్నాడు. వెదముందు ఈ పనిమనిషి ఈరోజే ఎగరకొట్టాలా! అది నీళ్ళు తెచ్చుంటే. హాయిగాస్నానంచేసి. హోటల్లో కడుపునిండా మెక్కి. మొదటి పీరియడ్ ఇంగ్లీషు పాఠం వూంచిపారేసే వాడు.

అతనికి మనసు మనసులోలేదు. కాసేపుండి బయటికివచ్చి కోళాయివైపుచూచాడు. దీరలు, బాకెట్లు కడుపుకున్న ఆడంగులు కోళాయి దగ్గర వాగ్యుద్ధం చేసుకుంటున్నారు. తను వాళ్ళతో కలబడి ఒక్క చెంబునీళ్ళు కూడా తెచ్చుకోలేదు, వెదవదిఅక్కడున్నది. అంతా అలాగజనమేకదా! వక్కంటివాళ్ళ నడిగి ఓ కూజా నీళ్ళు తెచ్చుకొంటే శుభ్రంగా ముఖం కడుక్కోవచ్చు. కానీ అడిగేది ఎవరి వూచీ? పనిమనిషి ఎందుకు పనిలోకి రాలేదు? ఇంకెన్నాళ్లు రాదు? దానికి అడ్వాన్సుగా ఇంత డబ్బు పారేయాలంటే-ఈ అలగాజనానికి కొవ్వు జాస్తీ—ఇలాంటి ప్రశ్నలతో పరామర్శలతో నక్కింటావిడతన్ను హింసించి కానీ నీళ్లు ఇవ్వదు. ఆమెను అడిగేకంటే ఏకంగా హోటల్లోనే ముఖం కడగటం నయం.

రామ్మూర్తి బట్టలు మార్చుకుని, టీటుగా దువ్వుకుని బయటుడ్డాడు. రోడ్డుమీద కూడా తన్ను అదే ఆలోచనలు పీక్కుతింటున్నాయి. ని జా ని కి తను కోళాయిదగ్గిరకెళ్ళి నీళ్లు తెచ్చుకోవలసిందే. మరీ అంతసిగ్గూ-ఆత్మాభిమానము అయితే ఎలా? తన దురభిమానం తన్ను ఎప్పుడో ఒకతూరి అవమానాలపాలు చేయకమానదు. పోయినవారం - ఆ వ్యూను బాలయ్యగాడిని తన్నబోయి ఒక పెద్ద సీను సృష్టించాడు. వక్కనే నారాయణరావు వుండి సరిపోయింది లేకపోతే ఆ వెధవ సిగరెట్లు కొనుక్కురమ్మంటే "అంగడిదగ్గరే తెచ్చుకోండిసార్" అంటాడా? వాడామాట అనటంతో తను కుత కుత ఉడికిపోయాడు. పట్టరానికోపంతో వాడికి రెండంటించాడు. వెదవ దెబ్బ తింటూనే చెమ్మెత్తిపోయాడు. తన వుద్యోగాన అక్కడ నారాయణసార్ ఉండి ఎలానో సర్దుమాటు చేశారుగాని, లేకపోతే ఎంత ఉపద్రవం జరిగేది?

రామ్మూర్తి ఆలోచనలు అంతమయ్యే సరికి స్కూలు చేరుకున్నాడు, కాంటీన్‌కు వెళ్లి ముఖం కడుక్కొని టిఫిన్ తీసుకుని క్లాసు వైపు దారి తీశాడు.

ఇంగ్లీషు, సోషల్ స్టడీస్ తనకు కొట్టిన పిండి. ఇన్‌స్పెక్టర్ హాలయ్యేలా పాఠాలు చెప్పాడు. అందరికీ చీవాట్లు పెట్టాడు. తన కొకడికే మంచికాంప్లిమెంటు పాంపేశాడు.

స్కూలు వదిలారు. ఇన్స్పెక్షన్ వర్కంతా ఇవ్వాళతో పూర్తయింది. ఇన్‌స్పెక్టర్‌గారు బస్సుస్టాండు దారి తీసేందుకు సిద్ధంగావున్నారు. ఇన్‌స్పెక్టర్-వ్యూను-హెడ్ మాష్టరు - రామ్మూర్తి - కడకు వీరేమిగిలారు ఆఫీసులో. మునిరి హెడ్మాష్టర్ నాలు గడుగులుచేసి ఇన్‌స్పెక్టర్‌ను సాగనంపి మళ్ళీ ఆఫీసులోకే జొరబడ్డాడు. ఇన్‌స్పెక్టర్‌ముందు నడుస్తున్నాడు. ఆయన వెనక రామ్మూర్తి ఆయన వెనక ఇన్‌స్పెక్టర్ వ్యూను బాగ్ నెత్తిమీద పెట్టుకుని నడుస్తున్నాడు. నడుస్తున్నవాడల్లా టక్కున వెనక్కి తిరిగి. "ఈ వూర్లో పనసకాయలు చాలా చౌకట నిజమేనా రామ్మూర్తిగారూ?" అని ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్.

"నిజమే సార్. చౌకే. రుచికూడా అద్భుతమండీ" జవాబిచ్చాడు రామ్మూర్తి.

"బస్సుస్టాండు వద్దే దొరుకుతాయికదూ?"

"అబ్బే అక్కడ దొరకవండీ. టౌనుహాలు దగ్గిర వుంటాయి సార్."

"అయితే రామయ్యా నీ పెళ్ళి రెండు కాయలు వట్రా" ఇన్‌స్పెక్టర్ వ్యూను చేతికి డబ్బు లిచ్చాడు.

అదనుకోసం వేచి ఉన్న రామ్మూర్తి "రామయ్యా వెళ్ళు వేగిరం" అంటూ వాడి నెత్తిమీద బాగ్ లాక్కున్నాడు. రామయ్య గుసగుస నడచి పొయ్యాడు. ఇన్‌స్పెక్టర్ ముందు వెళ్తున్నాడు. ఆయనబాగ్ రామ్మూర్తి చేతిలో వూగుతున్నది. రామ్మూర్తి సంతృప్తిగా, దర్జాగా, నీలుక్కున్ని నడుస్తున్నాడు. ఇన్‌స్పెక్టర్ తీరా బస్సెక్కాక తన సంగతి ఎలా మాట్లాడాలో మనసులో రిహార్సల్ చేసుకుంటున్నాడు రామ్మూర్తి. తన విశేషాధికార యన్ని ముగ్గురిని చేయకా మానదు. తన పని పూర్తిచేయకా పోదు. రామ్మూర్తి ముఖంమీద విజయ రేఖలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

— మద్దుకూరి చంద్రశేఖరరావు

అవేదన

పుష్యమి

మనిషి మనసులో స్వార్థం
ఒళ్ళు విరుచుకొంటున్నది!
మంచి చెడుకు బానిసయై
కళ్ళు నులుముకొంటున్నది!

మమత విడని సంస్కృతులను
మనసు దిక్కరిస్తున్నది!
పన లెరుగని మానవతను
నొసలు వెక్కిరిస్తున్నది!

అహం ఆ సికత్వానికి
అభోశన పడుతున్నది!
జాతి నీతి నియమాలకు
ఉద్వాసన చెపుతున్నది!

పైకంలో పైశాచిక
మూకం నర్తిస్తున్నది!
అతితెలివి వినాశానికి
ఆహ్వానా లిస్తున్నది!

కపటనాటకములకు ఆ
దరణ పెరిగిపోతున్నది!
నీతి సీమములకు ఎలుక
నీరసించి పోతున్నది!

పురాధిక సంస్కారం
బరాధూతమౌతున్నది.
అదువు సభ్యతల గిరాకీ
పేటురేగిపోతున్నది!

నవత పేర ప్రజలోమా
నవత సన్నగిల్లుతున్నది!
ఈ స్థితిలో కవి హృదయం
పరివేదన పడుతున్నది!

గ్రంథ సమీక్ష

రష్యాలో విప్లవదినాలు

రచన : అల్బర్ట్ రీస్ విలియమ్స్

ప్రచురణ : ప్రగతి ప్రచురణాలయం, మాస్కో. 312 పేజీలు: వెల రెండు రూపాయలు మాత్రమే. పుస్తకాలకు విశాలాంధ్ర ప్రచురణాలయం, ఏలూరురోడ్డు, విజయవాడ.

1917 వసంత కాలంలో రష్యాదేశానికి వెళ్లిన ప్రముఖ జర్నలిస్టులో ఈ పుస్తక రచయిత ఆల్బర్ట్ రీస్ విలియమ్స్ ఒకడు: "ప్రపంచాన్ని వుర్రూతలూగించిన పది రోజులు" అనే గొప్ప గ్రంథాన్ని రచించిన జాన్‌రీడ్ మరొకడు.

భారతదేశంలో జాన్‌రీడ్ గ్రంథాన్నిఅలాగే మాక్సిం గోర్కీ నవల "అమ్మను" తదితర ప్రపంచవిఖ్యాతి నవారు, తదుపరి కమ్యూనిస్టు వుద్యమంలోనికి వచ్చినవారు చాల మంది వున్నారు. ఆల్బర్ట్‌రీస్ విలియమ్స్ రచించిన వ్యాసావళి "రష్యాలో విప్లవదినాలు" కూడ ప్రాముఖ్యతలోనూ, పదువులను ఉత్తేజపరచడంలోనూ అదే కోవకుచెందిన గ్రంథం:

అంతే కాదు 1917 ఫిబ్రవరిలో జార్ చక్రవర్తుల పతనానంతరం తాత్కాలిక కెరెన్‌స్కీ ప్రభుత్వ హయాంలోనూ జనసామాన్యం ముఖ్యంగా కార్మికులు, రైతులు తదితర కష్ట జీవులు వహించిన సృజనాత్మక పాత్రను విలియమ్స్ గొప్పగా చిత్రించాడు. రాజానాని లెనిన్ గార్డ్‌లోనేగాక ఇతర నగరాల్లోనూ, గ్రామాల్లోనూ ప్రజలమధ్య నివశించారు. విప్లవాధినేత లెనిన్‌తో నన్ని హితంగా మెలిగారు. సభల్లో ఉపన్యసించారు. పర్యటనలో వుండగా ప్రతిమహకులైన శ్వేత మూరాల చేతుల్లో ఖైదీగా చిక్కి, దావుకు సిద్ధమయ్యారు, అకస్మాత్తుగా లోగడ తెలిసిన మిత్రుని తోడ్పాటువల్ల బ్రతికి బయటపడ్డారు.

విప్లవాధినేత, ప్రధానిగా వున్న లెనిన్ ఆ రోజుల్లో సామాన్యపౌరునికి అందుచున్న చారిదాలని రేషనుతో ఎలా జీవితం గడిపారో రచయిత వుపహరించారు. చలికాలంలో ఒకరోజున ఇంటిని వేడిచేసుకునేందుకు తగినంత బొగ్గులేక ఎలా చలితో బాధపడాలిసి వచ్చిందో వర్ణించారు. తద్వారాజనసామాన్యం యెడల లెనిన్ శ్రద్ధాసక్తులను నిరూపించారు.

ఈ వార్తలను కర్ణకర్ణిగా విన్ను రైతులు దూరప్రాంతాల నుండి వందలకొంది మైళ్ళు నడచివస్తూ తమ నాయకుడు లెనిన్ కొరకు అప్యాయంగా ఏవిధంగా ధాన్యాన్ని తెచ్చారో, కట్టెలను బొగ్గును మోసుకువచ్చారో రచయిత గొప్పగా చిత్రీకరించారు. ఇలాంటి భాగాలను చదువుతూంటే హృదయం పుప్పొంగనివారు వుండరు. నిజమైన ప్రజా నాయకుని యెడల విప్లవ ప్రజాపక్షం చూపే ఆదరాభిమానాలు గమనించితే ప్రతి వారికీ ఆనంద బాష్పాలు తన్నవు.

రష్యా దేశ చరిత్రలోనేగాక, మానవ సమాజ చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత వహించుచున్న జైత్రయాత్రను, ప్రథమసోషియలిస్ట్ సోవియట్ విప్లవానికి దిగ్విజయం చేకూర్చిన ఘటనలను కళ్ళకు కట్టినట్లుగా విలియమ్స్ వర్ణించారు. యాభై సంవత్సరాల అనంతరం చదువుతున్నా ఈ గ్రంథం పాఠకులను ఉత్తేజితులనుచున్నదంటే ఇర్వలిస్టుగా విలియమ్స్ రచనా నైపుణ్యాన్ని అభినందించక తప్పదు.

ఇలాంటి మంచి గ్రంథాన్ని అలస్యంగానైనా ప్రగతి ప్రచురణాలయం మాస్కోవారు తెలుగులో ప్రకటించినందుకు ధన్యవాదాలు! ఎక్కువ మంది ఆంధ్ర యువతీ యువకులు ఈ గ్రంథాన్ని చదువుతారనీ, 1917 రష్యన్ విప్లవ ఘటనలను అవగాహన చేసుకోగలుగుతారనీ ఆశించుదాం.

మనుషులుమనసులు

పవని నిర్మల ప్రభావతి

పుటలు : 152 : మూల్యం రు. 2

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్.

* * * *

కళ్యాణాయికి కళ్యాణి అందాలరాశి రచయిత్రి మాటల్లో "శృంగారాలహరి ఆత్రతన శుభకరి" అంటూ 'నీలాంబరి' రాగంలో అందాలాన్ని చుంబించేలా మనోహరంగా నృత్యం" చేయుగల నాట్యకత్తె. ఆగర్భ శ్రీమంతురాలు. తనకు ఒక ప్రత్యేకహోదా, అంతస్తుతన్నాయనిఊహించుకునేఅహంకారి. అన్న రమేష్ దృష్టిలో సంస్కారి, తన దృష్టిలో అంతస్తు తక్కువవాడైన డాక్టర్ ఉపేంద్రను పెళ్ళిచేసుకుంటుంది. అయినా మనస్సు నెంతగాటోకొట్టినా, అందంలో, ఐశ్వర్యంలో, ఏ విషయంలోనూ తనకు తక్కువగా ఉపేంద్ర తగడనే భావం ఏమూలనుంచో పొంచి పొంచి చూస్తూ వుంటుంది కళ్యాణి హృదయంలో.

'మా కట్యాణికి ఆవేశం ఎక్కువ. ఆలోచన తక్కువ. జాగ్రత్తగా చూసుకో' అని చెప్పి రమేష్ ఉపేంద్రకు అప్పగిస్తాడు.

డాక్టరుగా ఉపేంద్ర కళ్యాణితో సరదాగా ఎక్కువకాలం గడపలేక పోతాడు. కళ్యాణి లేడీస్ క్లబ్‌లో చేరుకుంది. స్త్రీ స్వాతంత్ర్యంపై పనంగా ఉపన్యాసాలిస్తుంది. మనోహర్ అనే క్లబ్బు ప్రాణన్ అమెరికా వెళ్ళడానికి సిద్ధపడుతుంటాడు. కళాకారిణి వంటాడు. నీవి విశాలభావాలం టాడు. మొత్తంమీద ఆమె మనస్సులో చోటు సంపాదించుకుంటాడు.

ఒకనాడు యింటికి వచ్చిన మనోహర్‌ను ఉపేంద్ర మర్యాద చెయ్యక తూష్ణీ, భావం చూపుతాడు. ఉపేంద్రను చూసిన మనోహర్ గతుక్కుమని వెళ్లిపోతాడు. మనోహర్‌ను యింటికి రానివ్వటం మంచిదికాదని అతను యోగ్యుడుకాడని ఉపేంద్ర భార్యను హెచ్చరిస్తాడు. అదిఅతనికునంస్కారమనుకుంటుంది కళ్యాణి.

మనోహర్ కట్టుకున్న భార్యను అమెరికాకు వదిలి, విజయ అనే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని, ఆమె గర్భిణి కాగానే, గర్భస్రావం చేయించేందుకు డాక్టర్ ఉపేంద్ర దగ్గరకు వచ్చి ఆతనిచేత చీవాట్లు తింటాడు. అంతేకాకుండా అతను పాల వ్యాపారి, దొంగ బంగారం, దొంగ నోట్లలోకూడా వ్యాపారం చేస్తాడు. ఈ విషయాలన్నీ మిత్రుడు భాస్కర్ వలన విన్నా, డాక్టర్ ఉపేంద్ర ఈ విషయాలేమీ తన భార్య కళ్యాణికి చెప్పకుండా అతనిని యింటికి రానివ్వవద్దనీ, తనవుగా ఉండవద్దనీ మాత్రమే చెప్తాడు.

శ్రీ హక్కులకై పోరాడే కళ్యాణి భర్త మాట పెడచెవిని పెట్టి మనోహర్‌తోను, లేడీస్‌క్లబ్బు సభ్యులతోను కలసి ఎక్కిళ్ళకి వెళ్తుంది. అక్కడ ఆమెను మభ్యపెట్టి తానామెవెనుక తుటాలు పట్టుకుని నిలబడి, నిర్మల అనే అమ్మాయిచేత ఫొటో తీయించి, ఆ ఫొటో సాయంతో ఆమెను బ్లాక్‌మెయిల్ చెయ్యబోతాడు మనోహర్.

మనోహర్ భార్య సుశీల తన భర్తదురాలాలను చూసి సహించలేక అతని దైర్యిని విజయద్వారా ఉపేంద్రకందజేసి, ఫొటో నెగెటివ్‌నీ నాశనం చేసేస్తుంది. అది సహించలేని మనోహర్ ఆమెను మేడపై నుండి క్రిందకు తోసేస్తాడు. ఆమె భర్తకు వ్యతిరేకంగా మరణవాఙ్మూలమిచ్చి చనిపోతుంది. మనోహర్‌ను పోలీసులు బేడీలువేసి తీసుకుపోతారు.

మనోహర్ తీసిన ఫొటోను, రాసిన బెదరింపును చూసి వత్తాసుతో కుమిలిపోతున్న కళ్యాణిని, మనోహర్ దైర్యిని విజయ తుడిచివేయడంసాధ్యం కాదు తాజ్‌మహల్‌ను షాజహాన్ కట్టలేదని వాదించే చితండవాదులు కూడా నేడు కొందరున్నారు.

భక్తి ఉద్యమాల సామ్యం

ఉత్తర హిందూ స్థానంలోను, దక్షిణ దేశంలోను గూడా, 14,15 శతాబ్దాలలో వచ్చిన సూఫీ, భక్తి ఉద్యమాలు భారత దేశంలో మతాల మధ్య,విశ్వాసాల మధ్య వచ్చిన ఏకీకరణకు ప్రతీకగా చెప్పవచ్చు. ఇట్టి ఏకీకరణ పరిణామం జరుగుతున్న సమయంలోనే విదేశీ సామ్రాజ్యవాదులు జొరబడటం జరిగింది.

సామ్రాజ్యవాదులు ఒకదశలో ఒక మతాన్ని వెనుకవేసుకొనివచ్చి మరొకదశలో మరొక మతాన్ని వెనుక వేసుకొని వచ్చి విధానాన్నిఅవలంబించారు. 1907 లో మింటో మోర్లే సంస్కరణలని పేరుచెప్పి దేశాన్ని విభజించడంకోసం ముస్లిమ్‌ప్రత్యేకనియోజకవర్గాలను ప్రవేశపెట్టారు.

అందుచేత భారతదేశ చరిత్రచూస్తే కొన్ని సమయాలలో మతవైరుధ్యాలు, సంఘర్షణలు కనబడినప్పటికీ మతసహనం భారతదేశ సంప్రదాయంగా కనుపిస్తుంది.

గాంధీజీ, మౌలానా అజాద్‌ల లౌకికదృష్టి భారతదేశ మత సామరస్యాన్నే ప్రాతిపదికగా చేసుకొన్నదని చెప్పవచ్చు. అంతేకాని పశ్చిమ దేశాలలోవలె మతం మీద లౌకికవాదుల తిరుగుబాటు మాత్రం కాదు

భారత దేశంలో నేడు చెలరేగుతున్న మతకలహాలు మతాధిపతులవలనకాదు. రాజకీయ ఉద్యమ నాయకులు రెచ్చగొట్టిన ఫలితంగానే ఈ కలహాలు సంభవించుతున్నాయి. అందుచేతనే ఈ మత కల్లోలాలు సమస్య రాజకీయ సమస్య తప్పితే మతైక సమస్యకాదు

దేశస్వాతంత్ర్యసంపాదనానంతరం ముస్లిములు ప్రజాస్వామిక వ్యవస్థ కనుగుణ్యంగా సర్దుబాట్లు చేసుకోవడం మొదలుపెట్టారు. కాని తమ అస్థులపై, ప్రాణాలపై ఒక పథకం ప్రకారం జరుగుతున్న దాడులు, హిందూ సంస్కృతిని అంగీకరించాలని పట్టులు వారిలో భయసందేహాలు కల్గించుతున్నాయి. అందువలన ఆత్మరక్షణకు వాదు సంఘటితం కావాలని బయలుదేరారు. హిందువుల వల్ల ఒక రకమైన అసమానం కూడా వారిలో బలపడ సాగింది. వేర్పాటు ధోరణులు తిరిగి తలెత్త నారంభించాయి.

ముస్లిం మతతత్వం ముస్లిములను వేడుతుంది. హిందూ మత దురహంకార శక్తులు - కొనకు లౌకిక దృష్టి కల్గిన హిందువులలో సైతం అసుమాలు రేకెత్తిండానికి అవకాశం కల్గించుతుంది.

సంకుచితమైన మతదురహంకార దృష్టి గత రెండు మూడు సంవత్సరాలుగా అతి త్వరితగతిని వ్యాపించుతోంది. ఆర్థిక దుస్థితివల్ల ఏర్పడిన నిరాశా నిస్పృహలతో ఇది మరింత పెచ్చు పెరుగుతోంది. ఇదే కాలంలో సంకుచిత దృష్టి, కుల, మత భాషా తత్వాలు విపరీతంగా పెరిగాయి

ఇట్టి నేపథ్యంలో బయలుదేరుతున్న మతకలహాల నివారణకు మనం ప్రయత్నించాలి మత సామరస్యం. లౌకికదృష్టి కల్గించాలి. అదే సమయంలో ఎవరి మతవిశ్వాసాలను వారు అనుసరించవచ్చు. తమకు యిష్టమైన రాజకీయ విధానాలను, పరిపాలనా విధానాలనుఇందులోగుదిగువ్వనవసరం లేదు.

నేటి ప్రపంచం

(కవ పేజీ తరువాయి)

ఇలాంటి సంక్షోభానే ఎదుర్కొంది. ఇపుడు ప్రాంకు విలువను తగ్గించితే, క్రమంగా పౌను, డాలర్ వగైరా అన్ని కరెన్సీలకు అదేగతి పడుతుందని అమెరికన్ - జపాన్ ఆర్థిక వేత్తలు అభిప్రాయ పడ్డాయి.

అందుచేత డిగాల్‌కు బుద్ధిచెప్పాలనే ఎత్తుగడ పెట్టుబడిదారీ కర్రెన్సీ విధానమంతటికీ గొడ్డలిపెట్టుగా తయారవుతుందని వారు ఎంచుతున్నారు. డిగాల్ నిర్ణయానంతరం ఫ్రాంకు విలువ నిలబడటం కూడ అందుకు నిదర్శనంగా వారు చెబుతున్నారు.

కెనడా బాటస్థ్యం

కెనడా ప్రభుత్వం తాము నాటో కూటమి నుండి క్రమక్రమంగా వైదొలగుతామనీ, ఏ శిబిరంలో చేరకుండా అలీన విధానాన్ని అనుసరించి పోతున్నామనీ ప్రకటించింది. పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని తమ వెనుకటి ప్రతిపాదనను పునరుద్ఘాటించింది. బాటే అమెరికాతో మైత్రిని వదులుకోడం తమ లక్ష్యం కాదన్నది.

నాటోకూటమి నుండి బయటపడేందుకు డిగాల్ ప్రభుత్వం యిదివరకే పునాదివేసింది. కెనడా ప్రభుత్వం కూడ అలీన విధానంవైపు మొగ్గుతున్నదంటే ప్రపంచాన్ని రెండు శిబిరాలుగా చీలిన యుద్ధోన్మాదుల సంకెళ్ళ నుండి ఒక్కొక్కరే ఎలా తప్పుకుంటున్నారో బోధపడుతుంది.

ఎన్నిక యూరపులో వ్యవసాయ పరుకుల ఉత్పత్తి పెరిగి, అదికోత్పత్తి మూలాన్ద వస్తుందని ఎలా గాభరా పడుతున్నాడో లోగడ సక్షిక్షలోని మాన్‌షాట్ వివేకపు పాఠకులు గమనించే వుంటారు. కెనడాలోనూ, ఆస్ట్రేలియాలోనూ, అమెరికాలోనూ, కూడా వ్యవసాయ పరుకుల వుత్పత్తి తీ సంవత్సరం పుష్కలంగా వుంది. రెండో వైపున జనసామాన్యం కొనుగోలుశక్తిపెరగ లేదు. అందుచేత ఆర్థిక సంక్షోభం వస్తుందేమోనని గాభరా పడుతున్నారు.

ద్రవ్యోల్బణమా? అదికోత్పత్తి సంక్షోభమా?

అమెరికన్ ఆర్థిక వేత్తలలో కొందరుమాత్రమే "ద్రవ్యోల్బణం" ఇంప్లేషన్ - ధోరణి ఇంకా కొనసాగుతుం దంటున్నారు. హెచ్చుమంది ఆర్థిక నిపుణులు 1969 లో ఆర్థిక మాంద్యం-1966 లో వచ్చిన రీసెస్ లాంటిది. తప్ప దంటున్నారు. అమెరికన్ లిబరల్ పత్రిక న్యూసిడీక్ కథనం ప్రకారం రెండో ప్రమాదానికే హెచ్చు ఆస్కారముందని తేలుతుంది.

టెక్నలాజికల్ రివల్యూషన్ పరిశ్రమల్లోనూ, వ్యవసాయంలోనూ ప్రచండమైన అవకాశాలను సృష్టించింగనీ, మార్కెటానికి కాందోషం పట్టిందనీ పెట్టుబడిదారీ తత్వవేత్తలు ఒకవైపున బుకాయిస్తున్నారు. కాని రెండోవైపున ఆ సాంకేతిక విప్లవం ఫలితంగా పరిశ్రమల్లోనూ, వ్యవసాయంలోనూ సాధించిన విజయాలవల్ల అధికోత్పత్తి సంక్షోభం రాబోతున్నదని గగ్గోలు పెడుతున్నారు. గుత్తస్వామ్యాపులకు అధిక లాభాలు చేకూర్చేందుకు నిలబెట్టిన 'అధిక ధరల పేకమేడ' అకస్మాత్తుగా కూలిపోతుందని గాభరాపడుతున్నారు.

పెట్టుబడిదారీ ఆర్థిక పండితులు తత్వవేత్తల ఆలోచనలు ఎలా ఆగమ్య గోచరంగా తయారయ్యాయ